యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★ "Registered" VSP / 142 / 2018- 2020

# క్రైస్తవనాడు

₹ : 5

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY REGD. NEWS PAPER
PUBLISHED FROM VISAKHAPATNAM

RNI APTEL / 2006 / 17980

ఎడిటర్ : వై.కనకరాజు

CHRISTAVANAADU
Post Box No. : 2
AdarshNagar(Po)
Visakhapatnam - 530 040

Website : christavanaadu.weebly.com
christavanaadu@gmail.com | christavanadu@gmail.com
christavanaadu1@yahoo.co.in
facebook: christavanaadu

Br Y Kanaka Raju : 7981542666 / 9346960601
Br Y L Raviraju : 9985656511 | Br Y Dhana Raju : 9866113513

దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము.


సంపుటి : 12 సంచిక : 12 2018 ఫిబ్రవరి 1-15 పేజీలు : 8

సత్యవాక్య పోరాటంలో... 12వ, సంవత్సరం.




ప్రభువా, నీవు మహాత్మ్యము గల వాడవు. ఆశ్చర్యకార్యములు చేయు వాడవు. ★

ప్రపంచ జనాభాలో అత్యధిక శాతం ప్రజలు దేవుడు ఆశ్చర్యకార్యములు చేయువాడని నమ్ముదురు. మానవులు చేయలేని, చేయజాలని ఆశ్చర్యకార్యములు దేవుడొక్కడే చేయగలరని ఆస్తికులు (దేవుని నమ్మినవారు) సంపూర్ణముగా విశ్వసించుదురు. మనమైతే అటువంటి శక్తిగల ఆశ్చర్య కార్యములెన్నో ప్రభువైన యేసుక్రీస్తు చేసినట్లు పరిశుద్ధ గ్రంథమందు వ్రాయించిన దేవునికి స్తోత్రములు చెల్లింప బద్ధులము. 2లో



సుత్తితో ఒక్క దెబ్బ వెయ్యగానే బండరాయి ముక్కలవదు. దెబ్బ వెనుక దెబ్బ వెయ్యాలి. ఒక్క ప్రయత్నంలోనే విజయం సిద్ధించదు.. ఎడతెగని ప్రయత్నం కావాలి.
- చాగంటి కోటేశ్వరరావు



బతుకులో సాతాన్ని హీరోగా చేయక, బతుకంతా యేసునే ఫాలో అయితే చాలు. బతుకులో మార్పు అందరికి తేటగా కనబడుతుంది.
- రెవ.డి.ఎస్.ఎన్.రాజు
గాజువాక, విశాఖపట్నం.



ఒక మనిషిని వందేళ్లు గుర్తుంచుకోవడానికి వందేళ్లూ బతకనక్కర్లేదు, ఒక్కరోజు చాలు. అతను సాధించిన విజయాలే అతన్ని వందేళ్లు గుర్తుంచుకొనేలా చేస్తాయి.
- రాజీవ్ కనకాల
'విక్రమార్కుడు' చిత్రంలో

## వేడెక్కిస్తున్న విభజనహోమలు! 2లో

'సిలువనుగూర్చిన వార్త, నశించుచున్న వారికి వెఱ్ఱితనము గాని రక్షింపబడుచున్న మనకు దేవుని శక్తి' - 1కొరింథీ.1:18

అందరూ ఆహ్వానితులే!

సికింద్రాబాద్ సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ వేదికగా
ఫిబ్రవరి 19 నుండి మార్చి 30 వరకు
ప్రతిరోజు ఉదయం 4గం॥ల నుండి 7గం॥ల వరకు
**'నా ప్రియుని ప్రత్యేకతలు'** అనే అంశంపై
**డా.జాయ్ చెరియన్ ప్రత్యేక ప్రసంగాలు!**
(యు.పి.ఎఫ్. రాంనగర్ చర్చ్ నుండి సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ వరకు బస్సు సౌకర్యము కలదు)



## పరలోకనేస్తం పరివర్తన మహోత్సవములు!
## .. అలా చేసే క్రైస్తవుడు లైసెన్స్‌డ్ వ్యభిచారి!



హైదరాబాద్ : బ్రదర్ ఐజక్ పరలోకనేస్తం వ్యవస్థాపకులు. వారు ఈనెల 4 నుంచి 8వ, తేదీ వరకు భరత్‌నగర్ ఫ్లై ఓవర్ దగ్గరున్న సర్కస్ గ్రౌండ్‌లో 'పరలోకనేస్తం పరివర్తన మహోత్సవములు' సభలు జరిపారు. ఆ సభల్లో కుటుంబ వ్యవస్థను గురించి ప్రసంగిస్తూ.. అనేక విషయాలను వాక్యానుసారంగా బోధించారు. (మిగతా సెంటర్ స్ప్రెడ్‌లో)



## అందర్నీ కలుపుకువెళ్తూ.. భరోసానిస్తున్న 'ఏ.పి. స్టేట్ క్రిస్టియన్ లీడర్స్ ఫోరం' వ్యవస్థాపకులు ఆలీవర్ రాయి! (సెంటర్ స్ప్రెడ్‌లో)

## BOUI 35వ, లేఖనాల పరిశోధనా సదస్సు (సెంటర్ స్ప్రెడ్‌లో)

## దైవసేవకు... సహకారులా.. విఘాతకులా?



డా.నిరీక్షణ కె.కంచర్ల

దేవుని సేవ చేస్తున్నామని దేవుని చిత్తాన్నిబట్టిగాక, తమ స్వంత ఆలోచనలను నెరవేర్చుకోవడానికి, విజ్ఞులు చెప్పినా వినని, మూర్ఖత్వంతో దుందుడుకుగా వ్యవహరిస్తూ బోధించేవారి వలన క్రైస్తవ సంఘం ఇప్పటికే నష్టపోయింది. ఉదా : ఇతరుల పండుగ సందర్భాల్లో బైబిలు పంచడం, ఉపన్యాసాల్లో పరుష పదజాలములతో సవాళ్లు విసరడం, బహు విడ్డూరం.

క్రీస్తులో ధైర్యము, విశ్వాసమంటే.. పైన చెప్పినట్లు వ్యవహరించడం కాదుగదా! ఒడుపుగా దేవుని 'సువార్త' మాటలు చెప్పి ప్రజల్ని 'ప్రభువు' దగ్గరకు నడిపించడం. అంతేగాని దురహంకారపోకడలతో.. దురుసు ప్రవర్తనతో తమకే ధైర్యమున్నట్లు, తామే ఈలాగున చేయగలమన్నట్లు వ్యవహరించడం 'ఆధ్యాత్మిక అనాచరికం!'. 'ఆధ్యాత్మిక నిరక్షరాస్యుల' వల్ల సంఘాల్లో 'దైవ లేఖన పామరులను' తయారుచేస్తూ కొందరు పబ్బం గడుపుతున్నారు. ఈ ధోరణులు మారాలి. ఇది కేవలం మా అభిప్రాయమే గాక అనుభవజ్ఞులైన దైవజనుల, విజ్ఞుల భావన కూడాను!

(హైద్రాబాద్ 'మరనాత థియోలాజికల్ సెమినరీ' డైరెక్టర్ డా.నిరీక్షణ కె.కంచర్ల గారిని కలిసిన సందర్భంలో వారియొద్ద విన్నమాటల్లో కొన్నింటిని మీకిలా అందించాం. - ఎడిటర్)




## పెద్దాపురంలో రక్షణ టివి సియండి బ్రదర్ జక్కుల బెన్‌హర్ ఆధ్వర్యంలో సువార్త సంగీత ఉజ్జీవ మహోత్సవాలు

8 లో

## పాస్టర్ ప్రవీణ్ దుర్బోధ!



- తమపై వస్తున్న విమర్శలెదుర్కోడానికి ఇస్కరియోతు యూదాను అడ్డుపెట్టు కోజూస్తున్న వైనం హాస్యాస్పదం!
- అందుకు సంబంధించిన వీడియో వాట్సాప్‌లో హల్‌చల్!
- పరిశుద్ధ గ్రంథాన్ని చదివి, ధ్యానించే సమయం లేకపోవడమే అందుకు కారణమా?
- తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతానికి అదో హాట్ టాపిక్‌గా మారింది. (వివరాలు వచ్చేసంచికలో)

## ప్రభు సేవలో.. సేవకులకు సహకారమందించుటలో..
## డా.ధనరాజు కోట నిరంతర ప్రయాణాలు!



హైద్రాబాద్ కేంద్రంగా దేశవిదేశాల్లో ముమ్మరంగా సేవలందిస్తున్న డా.కోట ధనరాజు గత డిసెంబర్ నుంచి ఈనెల వరకు నిరంతర ప్రయాణాలు చేస్తూ సేవకులను బలపరుస్తున్నారు. ఓ ప్రక్క ఉచిత భోజన వసతి సదుపాయాలతోబాటు నామమాత్రపు ఫీజులతో లివింగ్‌వర్డ్ థియోలాజికల్ కాలేజీ నిర్వహణ, మరోప్రక్క ఆర్ఫనేజ్ హోం పర్యవేక్షణ, సెమినార్లు, సభల్లో ప్రసంగిస్తుంటారు. మరి ముఖ్యంగా వాక్యపులోతుల విశ్లేషణలో వారిదో వినూత్న శైలి. అందు ఓ అంశం – "అనేకులు బైబిల్ అంటున్నారు ఈ పిలుపు తప్పుకాదా?" అన్నది 'క్రైస్తవనాడు' పేపర్లో గతంలో ప్రచురించాం. అందు – 'హోలీ'ని తొలగించి కేవలం 'బైబిలు' అని పలుకుట తగదన్నారు. 'హోలీ బైబిల్' అని ఇంగ్లీషులోను, 'పరిశుద్ధ గ్రంథము' అని తెలుగులోను 'హోలి/పరిశుద్ధ'తను కలిపి పలుకుట ఎన్నదగినదని వారెల్లప్పుడూ చెబుతుంటారు. దాన్నే గతంలో 'క్రైస్తవనాడు' ప్రచురించింది. వారి సేవలు మరింత విస్తరించాలని వారి సేవలను, సేవయెడల వారు చూపుతున్న భారాన్ని దగ్గరగా చూసిన పలువురు కోరుతున్నారు.

తెలంగాణ

## సంఘాలపై దాడిని ఖండించి ఆ సేవకులకు సహకరించిన పాస్టర్ షద్రక్!



సంగారెడ్డి జిల్లా దౌల్తాబాద్‌లో సంఘాలపై జరిగిన దాడిని ఖండించారు పాస్టర్ షద్రక్ మరియు వారి టీం. అంతేగాక దాడి జరిగిన సంఘాలకు సంబంధించిన సేవకులను కలిసి, వారితో చర్చించి, వారిని ప్రార్థనా సహకారాలతో బలపర్చి, మేమున్నామన్న భరోసాను కల్పించారు. ఇలాంటి దాడులు ఎక్కడజరిగినా క్రైస్తవలోకం వెంటనే స్పందించాలని, తగు విధమైన సహాయసహకారాలందించాలని విజ్ఞప్తి చేసారు పాస్టర్ షద్రక్.



తెలంగాణ

సంగారెడ్డి లో నున్న 'కంఫర్ట్ ఇన్ క్రైస్ట్ చర్చ్' కాపరులు శ్రీమతి రేచల్ అలీస్ ఫిల్‌బర్ట్ మరియు పాస్టర్ అబ్రహాము ఆధ్వర్యంలో ఫిబ్రవరి 8,9,10 తేదీల్లో ప్రత్యేక సభలు జరిపారు. విశ్వాసులకు లోతైన విషయాలు దృశ్యరూపకంగా వివరించారు. మధ్యప్రదేశ్ నుంచి వచ్చిన సేవకులు బోధించారు. (8లో)




(మొదటిపేజీ తరువాయి )

మానవాతీతముగా చేయబడిన, కనబడిన కార్యమేదైనా ఆశ్చర్యకరమే. యేసుక్రీస్తు తన బ్రతుకు కాలంలో చేసినటువంటి ఆశ్చర్యకార్యాలు తెలియజేసేందుకు నాకైతే ఈ జన్మ సరిపోతుందా? అన్పిస్తుంటుంది! కాని దేవుని చిత్త ప్రకారం చూస్తే సరిపోతుందనే నమ్మాలి. అందుకు దేవునికి స్తోత్రం.

**ఆయన మాత్రమే ఆశ్చర్యకార్యములు చేయువాడు. ★**

వ్రాయబడిన దేవుని మాట మన ప్రభువైన యేసుక్రీస్తు నందు సంపూర్ణముగా నెరవేరిందని మనకు తెలుసు. యేసుక్రీస్తు చేసిన అనేక ఆశ్చర్య కార్యములు నేటి దినాలలో ఘనంగా మనచే ప్రకటించబడు చున్నాయి. ఎందరో అలా చెప్పబడిన వాటిని నమ్మి ఆయనకు శిష్యులుగా మారుతున్నారు. మనమును అలాగుననే నమ్మి ఆయనకు శిష్యులమై ఆయనను వెంబడిస్తున్నాము. ఆయనను గూర్చి పరిశుద్ధ గ్రంథంనందు వ్రాయబడిన అనేక వచనాలపై సద్విమర్శలు, కువిమర్శలు చేయువారు కలరు. ఎవరైనా సరే పరిశుద్ధ గ్రంథంను చదువకుండా విమర్శించలేరు. విమర్శ చేయువారును, యేసుని ప్రేమించువారును పరిశుద్ధ గ్రంథం చదువుచున్నారు.

ప్రేమించువారు చదువుచున్నారంటే ఆయనను మరెక్కువగా తెలుసుకొని, తమ జీవితాలను ఆయనకై అంకితం చేయుట కొరకేనన్నది నిర్వివాదాంశం. యేసుని ప్రేమించువారు పరిశుద్ధ గ్రంథం చదువుట, అనేకులకు ప్రకటించుట సాధారణ విషయం. విమర్శకులు పరిశుద్ధ గ్రంథం చదివితేనే గాని విమర్శించలేరు. కాబట్టి విమర్శించుటకైనా పరిశుద్ధ గ్రంథం చదవాలి. విమర్శించు మిష చేతనైనా పరిశుద్ధ గ్రంథంను చదివింపజేస్తున్న యేసుక్రీస్తు ఆశ్చర్యకరుడే సుమా! ఆ విధంగానైనా క్రీస్తు ప్రకటింపబడుచున్నారు. అందుకు మనం సంతోషించాలి. విమర్శలకు తగు జవాబులు ఇచ్చేందుకు పరిశుద్ధ గ్రంథంను (యేసుక్రీస్తు) మరెక్కువగా మనం చదవాలి. అలా చదివి గ్రహించే అవకాశాన్ని ఇచ్చినందుకు మనం అట్టి వారిని ప్రేమించాలి. అట్టి విమర్శకుల కొరకు మనం ప్రార్థించాలి. సాత్వికముతో సమాధానాలు చెప్పి వారిని ఆలోచింపజేయాలి. వాక్యమనే విత్తనము వారి హృదయాలలో నాటువారిగా మన మాటలు, జవాబులు ఉండాలి. అలా మనచే నాటబడే ప్రతి విత్తనాన్ని ఫలింపజేయు సమర్థుడు దేవుడేయని మనం గ్రహించుట మరి శ్రేష్ఠమైన సంగతి. ఆ నాటువారిలో మీరు, నేను తప్పక ఉండాలి. అప్పుడే గురువుకు (క్రీస్తు) తగ్గ శిష్యులము అనిపించుకొంటాము. క్రీస్తును పోలి నడుచుకోవడమంటే ఇదే సుమా! శరీరధారులుగా మరే విషయంలోను క్రీస్తును పోలి నడువలేము. ఏదైనా ఒక విషయంలోనైనా తొట్రిల్లుతాము. మనం లోకంలో ఉన్నాము. ఇక్కడున్నదంతయు శరీరాశ, నేత్రాశ, జీవపుడంభమని పరిశుద్ధ గ్రంథం చెబుతుంది.

అట్టి ఆశలు ఈలోకంలో అధికము కాబట్టి మనం దేవుని మహాకృప వలన లోకానికి అనుగ్రహించబడిన క్రీస్తునందు మన జీవితాలను భద్రము చేసుకొందాము.

**ఆయన మహిమ గల నామము నిత్యము స్తుతింపబడును గాక. సర్వభూమియు ఆయన మహిమతో నిండి యుండును గాక – ఆమెన్ ఆమెన్ ★**


పై వచనం క్రీస్తుకు పూర్వం సుమారు 800 సంవత్సరాల క్రిందటిది. ఆ వాక్యం తర్వాత కాలంలో జన్మించిన మన ప్రభువైన యేసుక్రీస్తు విషయంలో సంపూర్ణముగా నెరవేరింది. ఈవిషయం పరిశుద్ధ గ్రంథం చదివే మనందరికి తెలిసిన విషయమే. యేసుక్రీస్తు అను నామము నేడు ప్రపంచమంతటా స్తుతింపబడుతుంది. దేశ భేదాలు లేవు, భాషా భేదాలు లేవు, ప్రాంతీయ తత్వాలు లేవు. ప్రపంచంలో ఆయనను స్తుతించువారు (క్రైస్తవులు) అత్యధికశాతం కలరు. క్రీస్తును వివరముగా, సంపూర్ణముగా తెలుసుకొనుటకు పరిశుద్ధ గ్రంథం ఒక్కటే ఆధారము. అది సంపూర్ణ గ్రంథము. దాన్ని చదివి గ్రహించేందుకు ప్రపంచంలో గల అన్ని దేశాలందున్న క్రైస్తవులు ఏకీభవిస్తారు. అందునుబట్టి సంతోషిస్తుంటారు. అలా తామెరిగిన క్రీస్తును గూర్చి వారికి తెలిసింది వీరికి, వీరికి తెలిసింది వారికి ప్రకటించుకొంటుంటారు. తద్వారా ఒకరికి ఒకరు క్షేమాభివృద్ధి కల్గించుకొంటూ క్రీస్తునందు సకలాశీర్వాదాలు పొందుతుంటారు. అట్టి వారి జీవిత విధానాన్ని దగ్గరనుండి గమనించువారికి ఆ విషయం తేటతెల్లంగా కన్పడుతుంది. ఇది జగమెరిగిన నిజం. ఆ విధంగా అన్నిదేశాల క్రైస్తవులు క్రీస్తు కొరకు ఏకమై సువార్తలు ప్రకటించుచు లోకమంతా పయనిస్తున్నారు. ఆయన ప్రేమతత్వమును బట్టి క్రైస్తవులు లోకమును ప్రేమిస్తూ ఆయనను ప్రకటిస్తున్నారు. ఇది ప్రభువైన యేసుక్రీస్తు తన శిష్యులకిచ్చిన ఒకేఒక ఆజ్ఞ! కాబట్టి ఆయన ఆజ్ఞను నెరవేరుస్తూ క్రైస్తవులందరూ సువార్త ప్రకటిస్తున్నారు. ఆయన నామాన్ని బట్టి తమ కొరకు, అక్కరతలు గల అనేకుల కొరకు తండ్రియైన దేవునిని వేడుకొంటున్నారు. ఆవిధంగా దేవుని జ్ఞానగ్రంథమని క్రైస్తవులు నమ్మే పరిశుద్ధ గ్రంథంనందు గల ప్రవచనాన్ని పరిపూర్ణం చేస్తున్నారు.

**అతనిని బట్టి మనుష్యులు తమ్మును తాము దీవించుకొందురు. ★** **(మిగతా వచ్చే సంచికలో)**

క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమ పరుస్తున్నప్పుడు ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. మరిన్ని రాసేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోగలరని కోరుతున్నాం -ఎడిటర్.

# వేడెక్కిస్తున్న విభజన హామీలు!





**తె**లుగు రాష్ట్రాల్ని విభజన హామీలు వేడెక్కిస్తున్నాయి. తెలంగాణ వరకు కాస్త పర్వాలేదనిపించినా ఆంధ్రలోమాత్రం తెదేపాకు, మిత్రపక్షమైన బిజెపికి తలనెప్పి కల్గిస్తున్నాయన్నది తెలుస్తూనే ఉంది. ఆంధ్రలో విపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చినట్లే కనిపిస్తూ సమావేశాలు జరుపుతున్నాయి. సియం చంద్రబాబుకు ఇది విషమ పరీక్షగా సక్రమించిందన్నది విశ్లేషకుల మాట. విభజన హామీలు నెరవేర్పుకోసం తెదేపా వారూ ముమ్మర ప్రయత్నాలే చేస్తూ కేంద్ర ప్రభుత్వాన్ని కాస్త కదిలించారని చెప్పకతప్పదు. విభజన హామీలు ఓవైపు తలనొప్పిగా ఉంటే మరోవైపు కాపుల రిజర్వేషన్ సమస్య తెదేపాని విపత్కర పరిస్థితుల్లోకి నెట్టేట్లు కనిపిస్తోంది. కాపుల వరకు చేయగలిగింది చేస్తే తెదేపాకి కొంతైనా ఉపశమనం కాగలదన్నది పలువురు కాపు నాయకుల మాట. అనుభజ్ఞుడనని చెప్పుకునే ముఖ్యమంత్రికి ఏం చేయాలో.. ఎలా చేయాలోనన్నది కొట్టినపిండే.. వేచి చూడండన్నది తెదేపా కేడర్లో అనేకుల వాదన. ఏం జరగనుందో వేచి చూడాల్సిందే!



ఆంధ్రప్రదేశ్‌కు ఈ విషయంలో టిఆర్ఎస్ ఎంపి కవిత వత్తాసు పలుకుటను ఆంధ్రులు స్వాగతిస్తున్నారు.. కృతజ్ఞతాపూర్వక అభినందనలూ చెబుతున్నారు.

# గమ్యం మనది దారి దేవునిది



రెవ.టి.ఎ.ప్రభుకిరణ్
హైద్రాబాద్

**లో**కంలో అందరూ మనకు గురువులే. కొందరిని చూసి ఎలా బతకాలో నేర్చుకోవాలి, మరికొందరిని చూసి ఎలా బతకగూడదో నేర్చుకోవాలి. ఇశ్రాయేలు రాజు అహాబు ఈ రెండో కోవకు చెందినవాడు తన ప్రజలకు రాజుగా అతన్ని దేవుడే నియమిస్తే, ఆ దేవుణ్ణే విస్మరించి విచ్చలవిడిగా జీవించాడు. నీతి నియమాలు, మంచి చెడులు గాలికొదిలేసి చరిత్రహీనుడయ్యాడు. ఒక సామ్రాజ్యాన్నే దేవుడు తన చేతికిచ్చినా తృప్తి చెందని ఆహాబు, తన కోటనానుకొని ఉన్న ఒక అమాయకుని పచ్చని ద్రాక్షతోట మీద కన్నేశాడు. దాని యజమాని నాబోతును కుట్రచేసి దారుణంగా చంపించి మరీ ఆ తోటను కబళించాడు. అతని ఆగడాలకు విసిగిపోయిన జనం 'అసలు ఇతని దుర్మార్గానికి అంతు ఉందా' అని నిరాశ చెందిన దశలో 'కుక్కలు నాబోతు రక్తాన్ని నాకిన చోటే అహాబు రక్తాన్ని నాకుతాయి (1 రాజులు 21:19) అంటూ దేవుడు తీర్పు చెప్పాడు. అదే జరిగింది కూడా, తన గొర్రెల్ని కాపాడి మేపడానికి నియమించిన కాపరి కసాయిగా మారి, వాటి మాంసానికి అలవాటుపడి, రోజుకొకగొర్రెను చంపుకొని తింటూంటే దేవుడు చూస్తూ ఊరుకుంటాడా? దేవుడు న్యాయవంతుడు. అయితే ఆయన న్యాయాన్ని తనదైన పద్ధతిలో, సమయంలో అమలు చేస్తాడు.

దేవుని ఆలోచనలు మానవుని ఆలోచనల వంటివి కావు. ఒక గమ్యాన్ని ఎన్నుకోవడంలో తప్పులేదు కానీ, ఆ గమ్యానికి దారి కూడా ఇలా ఉండాలనుకోవడమే చాలాసార్లు మనం నిరాశ చెందడానికి కారణమవుతుంది. వాగ్దాన దేశం చేరుకోవాలన్నది దేవుని ప్రజల తపన కాగా, ఆ గమ్యానికి తన ప్రజలను చేర్చే దారిని, అందుకు పట్టే సమయాన్ని మాత్రం దేవుడు నిర్ణయించాడు. మనం ఆశించిన న్యాయం జరగంలో జాప్యం జరిగినా, తాత్కాలికంగా అవరోధాలేర్పడినా అందులోనూ ఒక ఆశీర్వాదాన్ని మన కోసం దేవుడు దాచాడని గ్రహించాలి. ఈలోగా మన శత్రువైన సాతాను మనమీద విరుచుకుపడినా మనం చలించకూడదు. సాతాను మనల్ని భయపెట్టడానికి ప్రయత్నించడమే శత్రువు బలహీనతకు, పిరికితనానికి నిదర్శనమని మనం గ్రహించాలి (లూకా 4:6). సాతాను చేసే వికృత విన్యాసాల్ని చూసి నిజ విశ్వాసి మనసారా నవ్వుకోవాలి. దేవుని చేతిలో చేయివేసి సాగించే మన ప్రయాణం ఇటు మనకు అటు సంఘానికి కూడా ఎంతో ఆశీర్వాదకరంగా ఉంటుంది. 'దేవా, మరుక్షణంలో ఏమి జరుగుతుందో నాకు తెలియదు. కానీ అదంతా ఎరిగిన, కాలగతులు వశంలో ఉన్న నీ చేతిలో నాచేయి ఉంది కాబట్టి నిర్భయంగా ముందుకు సాగుతాయి' అంటూ విశ్వాసి చేసే ప్రార్థనకు పరలోకాన్ని కదిలించే శక్తి ఉంటుంది. ఆయన మనకోసం నిర్దేశించిన మార్గంలో ప్రతి అడుగునా అమూల్యమైన ఆత్మీయ పాఠాలు, సూత్రాలు ఉంటాయి. దుర్మార్గుడు ఎంత విర్రవీగినా వాని అంతం విషాదమే! విశ్వాసికి మాత్రం అంతిమంగా ఘన విజయమే!


సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు
**ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 7981542666 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

క్రైస్తవ విశ్వాసులైన
కాపు, కమ్మ, రెడ్డి, బ్రాహ్మణ, వైశ్య, బి.సి. తదితర కులాల
వివాహ సంబంధాల కోసం
సంప్రదించండి : కె.ఏడుకొండలరెడ్డి, నెల్లూరు. ఫోన్ : 9440649277

క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక





బ్రదర్ వై కనకరాజు (హోలీ బైబ్లిసిస్ట్)

# సొంత డబ్బాలు.. చిల్లులు!

ఈమధ్యకాలంలో క్రైస్తవుల్లో.. మరి ముఖ్యంగా బోధకులమంటున్నవారి మాటల్లో అత్యధికంగా వినబడేవి సొంత డబ్బాలే! వారినే వెంటాడుతున్న మందకు మాత్రం అవి చిల్లులు పడిన డబ్బాలుగా కనబడవు. అందుక్కారణం - మందను భ్రమపెడుతూనో, పొగడుతూనో లేక ఉద్రేకం కలిగిస్తూనో ఆ యా బోధకులు మాట్లాడడమే! పట్టి చూస్తే ఆ మాటలెంత డొల్లతనం కలిగున్నాయో ఇట్టే తెలిసిపోతుంది. వారినే గొప్పోళ్లు భావిస్తూ.. వారినే అనుసరించే మందకు మాత్రం అలా పట్టి చూడాలన్న ఇంగితమే ఉండదు. అందు చదువరులు.. ఉన్నతోద్యోగ.. వ్యాపారాదుల్లో ఉన్న వారిదైనా అదేశైలి. ఆ యా బోధకుల మాటల్లోనున్న అజ్ఞానాన్నిగాని, వారి బతుకుల్లో కనబడే చేష్టల్నిగాని, వారిని అనుసరించేవారు గమనించకపోవడం కడుదౌర్భాగ్యం. అందువల్లే ఆ యా బోధకులు నిర్భయంగా తమిష్టానుసారం ప్రవర్తిస్తూ ఇతరులచే విమర్శించబడుట నేటి దినాల్లో సర్వసాధారణమైపోవుట అత్యంత బాధాకరం. వినేవాళ్లు వెర్రోళ్లైతే దోచుకుని దాచుకుని విలాసాలు వెలగబెట్టేందుకు చెప్పేవాళ్లు ఎన్ని పోకడలైనా పోతారన్నది గమనార్హం. ఒక్కోసారి ఆ పోకడలు విపరీత పరిణామాలకు దారితీసి.. ఇతరుల యొద్ద క్రైస్తవానికున్న విలువ పోతుందన్న ఆలోచన అలాంటి బోధకులకు లేశమాత్రమైనా లేకుండుట వారి అవివేకాన్నే తెలుపగలదు. అజ్ఞానపు అరాచకపు మాటలతో సమాజంలో గలిబిలికి కారణమై.. తమనే గుడ్డిగా ఫాలో అయ్యే మందకు తాము చేస్తున్నదంతా దేవుని కోసమేనన్న భ్రమను కల్పిస్తూ ఆ మంద దగ్గర ఉన్నదంతా ఊడ్చేస్తుంటారు. ఆ ఊడ్చిందాంతో విలాసాలు వెలగబెట్టడం, చిత్ర విచిత్ర వస్త్రధారణలతో సోషల్ మీడియాలో కనిపించడం పరిపాటిగా మార్చుకొంటున్న సొంతడబ్బా కొట్టుకునే బోధకుల(?) వల్ల ఎవరికీ ఏ ప్రయోజనమూ ఉండదు.

**వ్యర్థమైనమైన మాటల వలన ఎవడును మిమ్మును మోసపరచనియ్యకుడి; ఇట్టి క్రియలవలన దేవుని ఉగ్రత అవిధేయులైనవారిమీదికి వచ్చును గనుక మీరు అట్టి వారితో పాలివారై యుండకుడి.** - ఎఫెసి 5:6,7

పై వాక్యానికి తగినట్లున్నవారు క్రైస్తవానికి అసలే తగరన్నది సేవలో అనుభజ్ఞుల మాట కూడాను! ఆ మాటలను యేసు అన్నట్లు 'చెవిన నాటనియ్యుడి'!! పై వాక్యాన్ని ఆచరణలో చూపితే అలాంటోళ్లకు, వారి మాటల గారడీలకు క్రైస్తవంలో కాలం చెల్లగలదు. వారి "సొంత డబ్బాల్లో.. చిల్లులు" అందరికీ తేటతెల్లం కాగలవు! ఏమంటారు?

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.**

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

**'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.**

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!



రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★

వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★


ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

**'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.**

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



## దేవుడు అవయవములలో ప్రతిదానిని 'తన చిత్త ప్రకారము' శరీరములో నుంచెను ★

భూమ్మీద నరులు పుట్టడం చనిపోవడం అనేది సర్వసాధారణ విషయమేనని అనేకులు తలుస్తారు! కాని అసలు ఎందుకు పుట్టాలి, ఎందుకు చనిపోవాలి అని ఒకసారి కూడా ఆలోచించరు. అలా ఆలోచించి ఎవరినైనా ఎందుకు పుడుతున్నాం, ఎందుకు చనిపోతున్నాం అని అడిగితే దానికి జవాబు చెప్పటానికి అనేక విధాలుగా ఇబ్బందిపడిపోతుంటారు. కొందరైతే మనిషిగా పుట్టడం ఏ జన్మలో చేసుకున్న పుణ్యమో అని చెబితే, మరికొందరు ప్రకృతిని అనుభవించడానికని, ఇంకొందరు ఏం చెప్పాలో తెలియక సతమతమైపోతుంటారు. అంతే గాని సరియైన జవాబు మాత్రం చెప్పలేరు. దానిని కారణం వారికి జనన మరణ విషయాలపై అవగాహనలోపమేనని భావించాలి. దీని విషయమై ఎన్నో పరిశోధనలు ప్రతిపాదనలు చేస్తూ శాస్త్రవేత్తలు తమ బిజీలో వారున్నారు. వీరికి కూడా కొంతే తెలుసని అసలు మనిషి పుట్టక వెనుకగల రహస్యం తెలియదని మనం సులువుగా గ్రహించగలం. పుట్టడం విషయంలో ఎంతోకొంత తెలుసుకుంటున్నా మరణించిన తరువాత విషయాలు ఎవరికీ తెలియవన్నది జగమెరిగిన సత్యమే. విద్యాభ్యాసంలో కూడా అతి ప్రాముఖ్యమైన ఈ రెండు విషయాలను ప్రక్కన పెట్టి, పుట్టిన ప్పటినుండి చనిపోయేంతవరకు ఆయా వ్యక్తుల జీవిత విషయాలను గూర్చి బోధించుట మనకు తెలిసిందే. సుమారు ఈ 100 ఏళ్ల లోపు జీవితాన్ని ఎలా జీవించాలో బోధిస్తున్నారు. చనిపోయిన తరువాత బ్రతుకుందని పరిశుద్ధగ్రంథం చెబుతున్న బోధను ఎందరు అంగీకరిస్తారు? ఆలోచించాలి. బ్రతికున్నంత వరకు సుఖసంతోషాలతో ఉన్నామా లేమా అని బేరీజు వేస్తారే తప్ప భూమ్మీదకి మనం ఎందుకు వచ్చాం అని ఆలోచించరు. జీవితాలను ఎలా మలుచుకుంటే సంతోషంగా ఉం టామోనన్నది ఆలోచించువారే అధికం. మన పిల్లలు పుట్టినప్పుడు ఎంతో సంబరపడిపోతాం. అప్పటివరకు తల్లి గర్భంలో ఉన్న ఆ శిశువు భూమ్మీదకు వచ్చిన తర్వాత మాత్రమే శ్వాస తీసుకోవడం అలవర్చుకుంటుంది. పుట్టే క్షణానికి ముందు గర్భంలో ఎలా శ్వాసిస్తుందో సంపూర్ణంగా మనకు తెలుసా అంటే అనుమానమే! గాని బిడ్డ గర్భంలో కూడా జీవించి ఉంటుందన్నది నమ్మాలి. ఎందుకంటే అప్పటి వరకు తల్లి గర్భంలో ఉన్న ఆ శిశువు తల్లి తీసుకున్న జాగ్రత్తలను బట్టి జీవిస్తుందట. అప్పటివరకు శ్వాసతో పనిలేని ఆ శిశువు భూమిమీదకు రాగానే శ్వాస తీసుకోవాలనే సమాచారం మెదడుకు చేరుతుందని, తర్వాత శ్వాసకు సంబంధించిన అవయావలు పనిచేస్తాయని, ఇవన్నీ జరిగేది కేవలం సేకన్ల వ్యవధిలోనే అని శాస్త్రవేత్తలు చెప్తారు. ఆ శిశువులో ఇన్ని మార్పులు జరుగుతుంటే మనం మాత్రం ఈ అవయవం అచ్చం నాలానే ఉందని చెప్పు కుంటూ సంతోషపడిపోతుంటాం. అది మంచిదే. ఎందుకంటే అప్పటి పరిస్థితి అటువంటింది. నాకంటూ ఒక బిడ్డ ఉందని ఆనందం. గాని ఆ శిశువు తల్లిని గుర్తించడానికి ఎంత సమయం పడుతుందో తెలుసా? సుమారు నాలుగు నెలలు పడుతుందట. అప్పటి వరకు శిశువుకు స్పష్టంగా కన్పడదని చెప్తున్నారు శాస్త్రవేత్తలు. దానిక్కారణం శిశువు కంటిలో ఉండే కణాలు అభివృద్ధి చెందకపోవడమేనట. అవి క్రమేపీ పరిపక్వత చెందడానికి సుమారు నాలుగు నెలలు పడుతుందట. ఒక్క కంటికే కాదు శరీరంలో ఉన్న అన్ని అవయవాలు పరిపక్వత చెందడానికి కొంత సమయం పడుతుందట. ఆ శిశువులో ఇన్ని మార్పులు జరుగుతున్నట్లు మనం ఎరుగుతామా? ఎరుగలేమనే చెప్పాలి. ఇదంతా శిశువు భూమిమీదకి వచ్చినప్పుడు జరిగే ప్రక్రియ మాత్రమే. మరి భూమి మీదకి రాకముందు (తల్లి గర్భంలోఉన్నప్పుడు) బిడ్డ ఎలా ఉంది అని మనం స్కానింగ్‌లో చూస్తూ తెలుసుకుంటున్నాం. కాని పిండానికి అవయవాలెలా ఏర్పడుతున్నాయో, ఎలా అభివృద్ధి చెందుతున్నాయో అందుకు గల కారణమేంటో స్పష్టంగా ఎవరూ చెప్పలేరు. మనకైతే దేవుడు తన అద్వితీయ గ్రంథమైన పరిశుద్ధ గ్రంథం బయలుపర్చారు. అందుకు దేవునికి స్తోత్రం. ఆ శిశువు క్షేమంగా భూమిమీదకి తీసుకొచ్చినది దేవుడేనని ఈ క్రింది లేఖనం ద్వారా తెలుసుకోగలం.

*నా అంతరింద్రియములను నీవే కలుగజేసితివి నా తల్లి గర్భమందు నన్ను నిర్మించినవాడవు నీవే.* ★

చదివిన లేఖనంలో ఎంతో అర్థం పరమార్థం దాగున్నదని గ్రహించాలి. ఎందుకంటే ఇంద్రియాలని కాకుండా అంతరింద్రియాలని వ్రాయబడింది గమనించండి! సాధారణంగా మనిషికి ఇంద్రియాలనేవి ఉంటాయనే మనం మన పాఠ్యపుస్తకాల్లో చదువుకున్నాం. కాని అంతరింద్రియాలుంటాయని పరిశుద్ధగ్రంథం స్పష్టీకరిస్తుంది. అంటే దేవుడు మనిషి ఇంద్రియాల విషయాల్లోనే కాకుండా అంతరింద్రియాలను కూడా కలుగజేస్తారని తెలుసుకోవాలి. అలాగే నా తల్లి గర్భమందు నన్ను నిర్మించినవాడవు నీవేనని దావీదు కెలా తెలుసు? ఆలోచించాలి! ఆ సంగతి దావీదు తల్లితండ్రులకే తెలియదు కదా! దేవుడు ఎవరికైతే చెప్పాలనుకుంటారో వారికి తప్ప మరెవరికీ చెప్పరు. ఎవరికైతే చెబితే ప్రపంచవ్యాప్తంగా స్థిరపడుతుందో వారినోటనుండే చెప్పిస్తారని పరిశుద్ధగ్రంథంను చదివి గ్రహిస్తున్న కొలది అర్థమౌతుంది. మనిషిని గర్భంలో నిర్మించిందెవరో లోకానికి దేవుడు తెలియ జేయాలనుకున్నారు కాబట్టి దావీదు ద్వారా తెలియజేసారు. ఎందుకంటే దావీదు చరిత్ర సాక్ష్యం గల మహారాజు. చూసారుగా దేవుడు ప్రణాళిక. అలానే మనకు తెలిసిన విషయాలను ఎవరికైనా చేరవేస్తున్నామా లేదా అని మనకై మనం పరిక్షించుకోవాలని మరిచిపోవద్దు. ఎందుకంటే ఎవరికీ తెలియని విషయాన్ని దేవుడు మనకు తెలియజేసారంటే దానిని మనం ప్రపంచానిని తెలియజెప్పాలనే తప్ప మనలో దాచుకోవడానికి కాదని గ్రహించండి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

## గమనిక

**అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్**

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam


## ఎందుకు?! :

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601, 9866113513


**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9346960601



డా.జాన్ దేవదాస్
హైద్రాబాద్

## 'క్రైస్తవనాడు' వర్ధిల్లుగాక!

నాడు నాడెల్ల
'క్రైస్తవనాడు'
వర్ధిల్లుగాక!
కనకరాజు కలము ప్రభువు మూసలో
ఏడు మార్లు పుటము
వేయబడునుగాక!
కనకుని కలము ప్రజకలమై రచనలలో
రవ్వలు రాల్చుగాక!
రాలిన రవ్వలు రగిలి జ్వాలలై
డెందంబులెల్ల వెలిగించు గాక!



'ప్రకటన గ్రంథాన్ని గురించి పాస్టర్ అబ్రహాము గారు
(సంగారెడ్డి, తెలంగాణ)
రచించిన సంచలనాత్మక వివరణలు మార్చి 1-15 'క్రైస్తవనాడు' నుంచి...!

## ప్రార్థన చేసే తల్లి ఉన్న ఏ ఇల్లూ పాడవదు : డా.జాయ్ చెరియన్



డా.జాయ్ చెరియన్





శ్రీమతి శాంతకుమారి, జాయ్ బెన్ని

విశాఖపట్నం : స్థానిక క్వర్క్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చ్ (క్యుయంబి)లో విశాఖపట్టణ స్త్రీల కూడికను నిర్వహించారు. శ్రీమతి విమల ఐజియా ఆధ్వర్యంలో 'అపెక్స్'లో స్త్రీల విభాగానికి సంబంధించి కూడికని తెలిసింది. యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (యుపిఎఫ్) వ్యవస్థాపకులుగా హైద్రాబాద్‌లో సేవచేస్తున్న డా.జాయ్ చెరియన్ ముఖ్య ప్రసంగానికి ఆహ్వానించబడ్డారు.

రక్షణ టివిలో ప్రశ్న – జవాబు కార్యక్రమంలో అప్పుడప్పుడు కనిపించే రెవ.సుధాకర్ మొండితోక శ్రీమతియైన శాంతకుమారి, కాకినాడకు చెందిన జాయ్ బెన్నిలు కూడా ప్రసంగాలు చేసారు. ఉదయం, సాయంత్రం కూడా వీరిద్దరూ ప్రసంగాలు చేయడంవల్ల ముఖ్యప్రసంగానికి విచ్చేసిన డా.జాయ్ చెరియన్ ప్రసంగాలకు సమయాభావమేర్పడింది. రెండు ప్రసంగాలకే మధ్యాహ్నం సుమారు రెండు గంటలయింది. ఆ తర్వాత ముఖ్య ప్రసంగం చేయాల్సిన డా.జాయ్ చెరియన్ పరిస్థితులను అర్థంచేసుకుని ప్రసంగాన్ని కుదించుకున్నారన్నది వారి మాటల్లోనే వ్యక్తమైంది. తద్వారా స్త్రీలెందరో చాలా బాధను వ్యక్తం చేసారు.



శ్రీమతి విమల ఐజియా

ఒకేరోజున ఉదయం నుంచి సాయంకాలానికి 6 ప్రసంగాలను నిర్వాహకులు వినిపించడం వల్ల మా ఓపికను పరీక్షించారని నాడక్కడ స్త్రీలలో గుసగుసలు వినిపించాయి. ఆ గుసగుసలు మధ్యాహ్నం భోజనాల సమయంలోనే బయల్పడ్డాయి. అవేమీ గమనించని నిర్వాహకులు రెండో సెషన్‌లోనూ దాన్నే రిపీట్ చేసి స్త్రీల సహనాన్ని పరీక్షించారని చెప్పుకున్నారక్కడ. అందువల్ల సాయంత్రం డా.జాయ్‌చెరియన్ ప్రసంగానికి బదులు సాక్ష్యం చెబుతూ కొంతే వాక్యమందించారు. స్థానిక సంఘం భోజన ఏర్పాట్లు చేసారు. వారు భోజనాలు ముందుగానే సిద్ధపరచినా వాటిని తినేందుకు మాత్రం సమయం మధ్యాహ్నం మూడయింది.



కార్యక్రమంలో హెబ్రోన్ సంఘ కాపరి శ్రీమతి మెర్సీజాన్ మరియు వారి టీము పాల్గొని పాటలను పాడారు. పాల్గొన్నవారిలో డా.సరోజినీ దేవదాస్ దంపతులున్నారు. విశాఖపట్టణ స్త్రీలంటూ జరిగిన ఈ కార్యక్రమంలో స్త్రీల హాజరు తక్కువగుటకు కారణాలు నిర్వాహకులే చెప్పాలన్న చర్చనాడక్కడ జరిగింది. ఇకపైనైనా ముఖ్య ప్రసంగానికి పిలిచినవారికి తగు సమయమివ్వాలి. సమయాన్ని కచ్చితంగా పాటించి కార్యక్రమాలను దిగ్విజయం చేయాలని నాడు కార్యక్రమంలో పాల్గొన్న పలువురు స్త్రీలు కోరుకున్నారు. నాడు జరిగిన కార్యక్రమానికి సంబంధించి జరిగిన చర్చల్లో ఇవి కొన్ని మాత్రమే! ఇకపై చేయబోవు కార్యక్రమాలైనా మేలుకరంగా జరగాలన్న ఆకాంక్షను ఈ విషయాలను విన్నవారు వ్యక్తపరుస్తున్నారు.

## BOUI 35వ, లేఖనాల పరిశోధనా సదస్సు



వేదికపై.. ప్రసంగిస్తున్న డా.లాజరస్ ప్రసన్నబాబు, జయశాలి పి.డి.సుందర్రావు, డా.జాన్‌సన్ విక్టర్, బిఒయుఐ పెద్దలు
ఇన్‌సెట్‌లో డా.లాజరస్ ప్రసన్నబాబు




మోదవలస, విజయనగరం

బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ ఇండియా ఇంటర్నేషనల్ (BOUI) వారు విజయనగరం జిల్లా మోదవలస గ్రామంలో 35వ, లేఖనాల పరిశోధనా సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. రెసిడెన్సియల్ బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ ఇండియా ఇంటర్నేషనల్ ప్రాంగణం అందుకు వేదికైంది. తెలుగు రాష్ట్రాల నుంచేగాక కర్ణాటక, తమిళనాడు, ఒడిశా తదితర రాష్ట్రాల నుంచి వందలాది విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

జయశాలి పిడి సుందర్రావు ముఖ్య ప్రసంగీకులుగా జరిగిన ఈ కార్యక్రమంలో డా.లాజరస్ ప్రసన్నబాబు, డా.జాన్సన్ విక్టర్‌లు ప్రసంగించారు. యూనివర్సిటీకి చెందిన ప్రిన్సిపాల్స్ సంతోష్, ఉపేంద్ర తదితరులు క్లాసులు బోధించారు. విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమం జరిగిన రోజుల్లో వసతి, భోజన సదుపాయాలను ఏర్పాటు చేసారు యూనివర్సిటీ వారు. ఈ కార్యక్రమంలో తెలంగాణకు చెందిన బిషప్ హ్యారీ సెబాస్టియన్ ప్రత్యేకంగా ఆహ్వానించబడ్డారు. వారు తమకెంతో సహకరించారని యూనివర్సిటీవారు చెప్పారు. అందుకు తగ్గట్లే ఆయన కూడా జయశాలి పిడి సుందర్రావు, డా.లాజరస్ ప్రసన్నబాబు, డా.జాన్సన్ విక్టర్‌లను పొగడ్తలతో ముంచెత్తారు. వారు చేస్తున్న సేవలను కొనియాడారు.

## పరలోకనేస్తం పరివర్తన మహోత్సవములు!
## .. అలా చేసే క్రైస్తవుడు లైసెన్స్‌డ్ వ్యభిచారి!





(మొదటి పేజీ తరువాయి) కుటుంబ వ్యవస్థను బలంగా కట్టుకొనేందుకు తగు సూచనలూ చేసారు. అందు టూకీగా కొన్నిటిని మీకిలా అందిస్తున్నాం.. భర్తే ఇంటికి యాజకుడు. ఇంటికి భర్తే కెప్టెన్, భార్య వైస్ కెప్టెన్. లవ్ మ్యారేజ్ చేసుకోకూడదు. ఒకే పెళ్లి.. మరొక పెళ్లికి ఛాన్స్ లేదిక్కడ అంటూ బైబిల్‌ను ఎత్తి అందరికి చూపారు. భర్త ఎలాంటివాడైనా భార్య లోబడాల్సిందే.. నీవు లోబడితే నీ భర్తపని దేవుడు చూసుకుంటాడు.

ఈ దేశ చట్టం డైవోర్స్‌కి ఒప్పుకున్నా పరలోక చట్టం ఒప్పదు.. చట్టం దాన్ని కాపురమన్నా బైబిల్ మాత్రం దాన్ని వ్యభిచారమంటుంది.. అలా చేసే ప్రతి క్రైస్తవుడూ లైసెన్స్‌డ్ వ్యభిచారిగానే లెక్క! స్వస్థతలకంటే.. ఆరోగ్యం కంటే వాక్యం గొప్పది.



అలా అనేక అంశాలు ఆనాడక్కడ విశ్వాసులకు బోధించబడ్డాయి. చివర్లో ప్రార్థనావసరతలగల వారికోసం బ్రదర్ పి.ఐజక్ ప్రార్థించారు..బలపర్చారు.




## అందర్నీ కలుపుకువెళ్తూ.. భరోసానిస్తున్న 'ఎ.పి. స్టేట్ క్రిస్టియన్ లీడర్స్ ఫోరం' వ్యవస్థాపకులు ఆలీవర్ రాయి!



జనవరి తొమ్మిదిన విజయవాడలో 'క్రైస్తవుల మహా సమ్మేళనం' దిగ్విజయంగా జరిపిన ఎ.పి.స్టేట్ క్రిస్టియన్ లీడర్స్ ఫోరం' వ్యవస్థాపకులు ఆలీవర్ రాయి తమ తదుపరి కార్యక్రమాలను ముమ్మరం చేసారు. గతంలో ప్రతి జిల్లాలోను క్రైస్తవ నాయకులు, పాస్టర్లతో కార్యక్రమాలు నిర్వహించడమేగాక వారందరికి అందుబాటులోనే ఉంటున్నట్లు తెలుస్తోంది. మళ్లీ ఈనెల 12వ, తేదీనే విజయవాడలో ప్రముఖ హోటల్‌నందు మరో కార్యక్రమాన్ని నిర్వహించి నేనున్నానన్న భరోసా కల్గించారని సేవకులనుకుంటున్నారు.


ఆలీవర్ రాయి ముద్రించి పంపిణీ చేస్తున్న 'ఎ హేండ్‌బుక్ ఫర్ ది క్రిస్టియన్ కమ్యూనిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్' పుస్తకం క్రైస్తవులకు తమ హక్కులను గురించి తెలుపుతోందంటున్నారు. ఆ పుస్తకం సేవకులకేగాక విశ్వాసులకు సహితం ఎంతో ఉపయోగకరంగా ఉందంటున్న వారనేకులు. ఇన్నాళ్లకు తన స్వంత ఖర్చులతో.. ఎవ్వరి దగ్గర ఏ విధంగాను దండుకోకుండా సేవచేసే వ్యక్తిగా ఆలీవర్ రాయి రావడం ఎంతో బలాన్నిచ్చిందన్న సేవకులు ఎక్కువగానే ఉన్నారు. అవునుమరి! రకరకాల పేర్లతో ప్రొటెక్షన్ కల్పిస్తామంటూ మెంబర్‌షిప్‌ల పేరట దండుకున్న వారినే ఇన్నాళ్లూ చూసాం. అందుకు భిన్నంగా కనబడుతున్న ఆలీవర్ రాయి ఎంతైనా అభినందనీయులన్న సాక్ష్యాన్ని పొందుతున్నారు. దాన్ని కడవరకూ నిలబెట్టుకొనేందుకు ఆయన మరింత ముమ్మరంగా కృషి చేయాల్సిందేనన్నది అనేక క్రైస్తవ నాయకుల భావన!




## జీసస్ సేవ్స్ మినిస్ట్రీస్ (హైద్రాబాద్) వ్యవస్థాపకులు బిషప్ ఎం.జాషువా పరిచర్యలు!

12 జనవరి 2018 : 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ అడ్వాన్స్‌డ్ డెంటల్ హెల్త్' మినీ ఆడిటోరియం, 3వఫ్లోర్, గవర్నమెంట్ డెంటల్ కాలేజీ & హాస్పిటల్, అఫ్జల్‌గంజ్, హైద్రాబాద్

నిర్వాహకులు బిషప్ జాషువా, బిషప్ ఎ.కె.మూర్తి, డా.గెర్రీ క్యురటోలలు (యుఎస్ఎ) ప్రసంగించారు.



డా.గెర్రీ క్యురటోల (యుఎస్ఎ)



బిషప్ ఎం.జాషువా

13 జనవరి 2018 : 'ట్విన్ సిటీస్ ఫ్రెష్ రివైవల్ కాన్ఫరెన్స్ అండ్ ఎ సెమినార్ ఆన్ వెల్‌నెస్' పేరుతో లీడర్స్ & యూత్ కాన్ఫరెన్స్ లూథరన్ చర్చ్, లక్డీకపూల్ 9:30 నుచి 4 వరకు జరిగింది. దీంట్లో విదేశీ స్వదేశీయులు తమ బోధలను వినిపించారు.

19 జనవరి 2018, విశాఖపట్నం : 'ది లేటర్ రైన్ సెమినార్' పాస్టర్స్ & లీడర్స్ పెలోషిప్ జరిగింది. రెవ.జోసెఫ్ కెల్లీ (యుఎస్ఎ) ప్రసంగించారు. బిషప్ ఎం.ఎ.పాల్ ఆతిథ్యమిచ్చారు. బిషప్ ఎం.ఎ.పాల్ తనయుడు రెవ.డా.అనిల్ పాల్ కార్యక్రమాన్ని ఆద్యంతం నడిపారు. తమ మినిస్ట్రీ ద్వారా జరిగే పరిచర్యలను బిషప్ ఎం.జాషువా వివరించారు. క్రైస్ట్‌చర్చ్ వేదికగా కార్యక్రమం నిర్వహించబడింది.



అపొ.రెవ.జోసెఫ్ కెల్లి,
తర్జుమా చేస్తున్న బిషప్ యెహోషువా




బిషప్ ఎం.ఎ.పాల్
తర్జుమా చేస్తున్న రెవ.డా.డేవిడ్ రాయి





సెమినార్‌ని ఆద్యంతం ఓ క్రమంలో నడిపించిన రెవ.డా. అనిల్ పాల్ (విశాఖపట్నం)

## దేశ విదేశీ ప్రసంగీకులతో విశాఖలో విమోచన మహోత్సవములు



బోధనలు చేస్తున్న రెవ.డా.వరప్రసాద్



విదేశీ మిషనరీ రెవ.జాన్‌సన్

విశాఖపట్నం : స్థానిక 'సిటీ క్రైస్ట్ చర్చ్' వ్యవస్థాపకులు రెవ.డా.వరప్రసాద్ విమోచన మహోత్సవములు పేరట విశాఖలో సభలు జరిపారు. సభలో విదేశీయులతోబాటు బిషప్ ఎం.ఎ.పాల్ బోధలను చేసారు.



## విజయనగరం సిమ్స్ చర్చ్‌లో సిలువ శక్తి మహోత్సవములు












14-02-2018 నుండి 1-04-2018 వరకు సిమ్స్ సంఘంలో లెంట్ డేస్ ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. ఆసక్తి ఉన్నవారు పాల్గొనే అవకాశముంది.

పాస్టర్ & హా. ప్రెసిడెంట్ : రెవ.ఎం.జోసెఫ్ ప్రకాశ్,
సెక్రటరీ : సంఘమిత్ర డా.ఆర్.ఎస్.జాన్,
ట్రెజరర్ : రెవ.ఎం.ఎ.నాయుడు

## బిషప్ పి.పీటర్ దంపతులకు అభినందనలు!



గాజువాక, విశాఖపట్నం

స్థానిక మన్నాచర్చ్ కాపరి మరియు మన్నా మినిస్ట్రీస్ వైస్ ప్రెసిడెంట్ బిషప్ పి.పీటర్ దంపతులు గత డిసెంబర్, జనవరి నెలల్లో జరిపిన కార్యక్రమాలనుబట్టి అనేకుల అభినందనలు పొందుతున్నారు. సంఘస్తులయొద్దేగాక ఇతరుల యొద్ద కూడా మంచి సాక్ష్యం కలిగిన కుటుంబంగా పేరెన్నికగన్నవారు. వారు చేస్తున్న పరిచర్య, సహకారాలు, ప్రార్థనలు, మరియు వారు 'క్రైస్తవనాడు' కొరకు చేస్తున్న ప్రార్థనలను బట్టి వారికి మా కృతజ్ఞతలు – ఎడిటర్

**రచయిత గురించి..!**

**డా.నిరీక్షణ కె.కంచర్ల హైందవ కుటుంబములో జన్మించి, ప్రభు క్రీస్తు దర్శనభాగ్యమొంది గత 28 సంవత్సరాలుగా దేవుని సేవలో ఉన్నారు. సంఘ కాపరిగా, బైబిలు ఉపాధ్యాయులుగా, సువార్తికులుగా, గీత రచయిత మరియు పద్యగాయకునిగా దేవుని సేవలందిస్తూ, టి.వి., రేడియో మరియు రచనల ద్వారా దైవసేవలందిస్తున్నారు.**

**స్వదేశంలోనూ, విదేశాలలో దేశీయ విద్యతోబాటు పలు వేదాంత విద్యలను అభ్యసించి ప్రజా చైతన్య సేవలో కొనసాగుతున్నారు. బైబిలు ఉపాధ్యాయులుగా గత 28 సంవత్సరాలలో వేలమంది యువతీ యువకులకు తర్ఫీదు చేసారు. వారిలో అనేకులు సంఘ నిర్మాతలుగా, సువార్తికులుగా, ఉపదేశకులుగా దేశ విదేశాలలో సేవలందిస్తున్నారు.**

**వీరికి తబిత గుళ్ళపల్లి గారితో వివాహమై రూత్ హర్షిత మరియు గీత్ హర్మిత కుమార్తెలతో కుటుంబమును, సేవను కొనసాగిస్తున్నారు. వీరి సతీమణి తబిత మరనాత చిల్డ్రన్ హోమ్ డైరెక్టరుగా సేవలందిస్తు సంఘ సేవలలో సహకరిస్తున్నారు.**



**Dr. Nireekshana K. Kancharla**
MA., MBA., M.A., M.Div., M.Th., D.Min., (Ph.D. In Phil. AU. AP)
Director : **Maranatha Theological Seminary**
Hyderabad

# సమాలోచన – 2

## అంశాలు.. ఇప్పటి క్రైస్తవంలో కనబడే నిజాలు!

**ప్రభువు ఎక్కడ చూపిస్తే అక్కడ, ఎవరిని ప్రసాదిస్తే వారికి సువార్తను ప్రకటించటమే సర్వలోకానికి వెళ్ళి సువార్తను చాటించటం! ఇటువంటి చిక్కు సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించవలసిన కర్తవ్యం విశ్వాసులమీద, పెద్దల మీద, కాపరులమీద ఉన్నదని వేరుగా చెప్పనవసరం లేదుకదా! భావోద్వేగాలు, అలవిమాలిన అభిమానాలు విడిచి అందరు సామరస్యంతో పురోగమింతురు గాక! (ఇది గత డిసెంబర్ 1-15లో ప్రచురించబడినదాంట్లో చివరి భాగం. ఆ తదుపరి ఇక చదవండి.)**

**భూ**మ్యాకాశాలను సృజించిన సృష్టికర్తయైన దేవుడు తన ప్రేమను మానవాళికి పంచటానికి తన ప్రతినిధులుగా ఎన్నికచేసుకున్న బోధకులు, సువార్తికులు, విశ్వాసులు ప్రభుని బోధనలను యింతకాలంగా ప్రచురపరుస్తూవున్న, విశ్వవ్యాప్తమైన క్రైస్తవ సంఘం క్రొత్తవారిని ప్రభువు సన్నిధికి నడిపించవలసినంతగా నడిపించకపోవడానికి కారణం బోధకుల లోపమా? శ్రోతల నిర్లక్ష్యమా? లేక చుట్టూ ఉన్న పరిసరాల ప్రభావమా? ఈ విషయాలను సమాలోచింపవలసిన కర్తవ్యం, ప్రతి క్రైస్తవుని మీద ఉన్నదని గత సంచికలో తెలుసుకున్నాం. ఈ సంచికలో బోధకులు, సంఘాధికారులు ఆత్మావలోకనం చేసుకొనవలసిన విషయాలను పరిశీలన చేద్దాం!

### సేవకులు - ఆత్మావలోకనం

అసలు సత్యవాక్య బోధనాభ్యాసం లేకుండ, అనుభవజ్ఞుల దగ్గర శిష్యరికం చేయకుండ, ఏవిధమైన అనుభవజ్ఞానం లేకుండ సువార్త సేవలో ప్రవేశించటం దుడుకుతనంతో కూడిన అనాలోచిత చర్యగా భావించటం తప్పుకాదు. అటువంటి పసితనంతో కూడిన, స్వానుభవరాహిత్యమైన సేవలు, యోగ్యులైన దైవ సేవకులకు, వారి సేవలకు ఆటంకం కలిగించే అనాధ్యాత్మిక పోకడలని చెప్పక తప్పదు. "దేవుని యెదుట యోగ్యునిగాను, సిగ్గుపడనక్కరలేని పనివానిగాను, సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను, నిన్ను నీవే దేవునికి కనపరచుకొనుటకు జాగ్రత్తపడుమని పౌలు తనవారసుడైన తిమోతిని హెచ్చరించుట, నేటి సేవకులైన వారిని కూడ హెచ్చరించటం కాదా! (2 తిమోతి 2:15).

మరొక విషయమేమంటే, మనం సువార్తను చాటించటానికి యోగ్యులమని భావించి, దానిని మనకప్పగించిన క్రీస్తు స్వామిని, ఆయన మహా ప్రేమను విస్మరించి, కేవలం మనుష్యులను సంతోషపెట్టటానికి, వారికనుకూలమైన భాషా, భావాలతో, స్వప్రయోజనాల కోసం, వాక్యార్థాన్ని కుదించి, మదించి సువార్తను ప్రకటించకుడదు. హృదయ రహస్యాల నెరిగిన ప్రభువు, తన వార్త ఏవిధంగా ప్రకటింపబడుతుందో తెలుసుకోలేడా? ఈ విషయాన్ని పౌలు థెస్సలోనికయులకు వివరిస్తూ, "సువార్తను మాకు అప్పగించుటకు యోగ్యులమని, దేవుని వలన ఎంచబడినవారమై, మనుష్యులను సంతోష పెట్టువారము కాక మన హృదయములను పరీక్షించు దేవునినే సంతోషపెట్టువారమై బోధించుచున్నాము" అంటున్నాడు (1 థెస్సలోనిక 2:4).

సువార్తికునిపై గురుతరమైన బాధ్యత ఉన్నదని సంఘము, సువార్తికుడు మరువకూడదు. స్వ, పర బేధాలు ఆత్మస్తుతులు, అనుచిత భావాలు విడనాడాలి. ఇతరుల మెప్పు పొందటానికి, సత్యవాక్యార్థాన్ని మరుగుపరచి కుయుక్తిగా నడుచుకుంటూ, స్వార్ధ బుద్ధితో, దేవుని వాక్య పరిపూర్ణభావాన్ని, వక్రీభవింపచేసి, మిడిమిడి జ్ఞానంతో, అర్థాన్ని అనర్థంగా ధ్వనింపజేస్తూ, బోధిస్తున్న బోధకుల వలన, సువార్త వ్యాప్తి నత్తనడక నడుస్తున్న విధానాన్ని నిర్భయంగా, నిస్సంకోచంగా ఖండించాలి. దివ్యజ్ఞానియైన దేవుని మెప్పు పొందటానికి, సర్వదా ప్రయత్నించాలి. కొరింథీ సంఘానికి వివరిస్తూ పౌలు – "అయితే కుయుక్తిగా నడుచుకొనకయు, దేవుని వాక్యమును వంచనగా బోధింపకయు సత్యమును ప్రత్యక్షపరచుటవలన, ప్రతి మనుష్యుని మనస్సాక్షి యెదుట మమ్మును మేమే, దేవుని సముఖమందు మెప్పించుకొనుచు, అవమానకరమైన రహస్య కార్యములను విసర్జించుచున్నాము" అంటున్నాడు (2 కొరింథీ 4:2).

మనము బోధింపవలసినది నిష్ప్రయోజనమైన నిరర్థకుల విజ్ఞానాన్ని కాదు. దేవుని సంకల్పాన్ని గ్రహించి, పరిపూర్ణమైన విశ్వాసాన్ని పాదుకొల్పి, స్వస్థబుద్ధిని పొంది, విశ్వాస ప్రేమ, పరిశుద్ధతలతో నిలకడగా ఉండి, సత్యమార్గం తప్పకుండ, శాంతి, సమాధానాలతో, క్రీస్తు ప్రభువును త్రికరణాలతో ప్రత్యక్షపరుస్తూ, పరలోకాన్ని పొందగల పవిత్రార్హతలను ప్రసాదించే, దివ్యజ్ఞాన సంపన్నమైన సత్యసువార్తను పౌలు భక్తుడు కుడ ఈ విషయాన్ని నొక్కివక్కాణిస్తున్నాడు. "పరిపూర్ణులైనవారి మధ్య జ్ఞానమును బోధించుచున్నాము. అది ఈ లోకజ్ఞానము కాదు. నిరర్థకులైపోవుచున్న ఈలోకాధికారుల జ్ఞానము కాదుగాని, దేవుని జ్ఞానము మర్మమైనట్టుగా బోధించుచున్నాము" (1కొరింథీ 2:6). మనుష్యుల దయకోసం ప్రాకులాడకుండ, క్రీస్తు ప్రభుని కోసం అనేకులను సంపాదించి, ఆత్మజ్ఞానాన్ని కలిగించి, శిష్యులుగా తీర్చిదిద్ది, ఆధ్యాత్మిక సౌరభాలు వెదజల్లే ఆత్మీయులుగా రూపొందింపజేయాలి. ఇదే విషయాన్ని పౌలు గలతీయులకు వివరిస్తూ – "ఇప్పుడు నేను మనుష్యుల దయను సంపాదించుకొన జూచుచున్నానా? దేవుని దయను సంపాదించుకొన జూచుచున్నానా? నేను మనుష్యులను సంతోషపెట్టువాడనైతే, క్రీస్తు దాసుడను కాకపోవుదును" అంటున్నాడు (గలతీ 1:10).

ఈనాటి సంఘ వాతావరణమును పరిశీలిస్తే ఎక్కువ శాతం మనుష్యులను సంతోషపెట్టే సేవకులు ఎక్కువగా కనబడుతున్నారు. అలాగని వారికి దైవ సంతోషాన్నందించే సమయంలో నేర్పించడం విధాయకం. అలా కాకుండా ఎక్కువ శాతం స్వార్థాపేక్షతో, వ్యక్తిగత ప్రయోజనాలే ఆధారంగా సాగుతున్న సేవ నిరర్థకమైనది. తమకోసం ప్రజలను పోగుచేసుకోవటం కంటే వారిని సరిగా ప్రభువు దగ్గరకు నడిపించగలిగినవాడే యోగ్యమైన సేవకుడు. సువార్తను సువార్త ధర్మంతో జరిగించాలి. అలాకాకుండా స్వధర్మ పద్ధతిని అనుసరించే బోధకులైనా, భక్తులైనా దేవునికిష్టులు కారు. మరొక సంగతేమిటంటే సేవకులు దైవ సేవలో ఒత్తిడిగా, దుసుములాడుతూ సేవచేస్తున్నారా? లేక ఒత్తిడిగా ఉండటమే సేవనుకొంటున్నారా? దేవుడిచ్చిన దైవజ్ఞానంతో నడుచుకుంటూ, ఎక్కడికి వెళ్ళాలా, ఎక్కడికి వెళ్ళనక్కర్లేదు అనే విచక్షణను కలిగియుండి సేవలో కొనసాగాలి. కొన్ని సందర్భాలు తప్పవేమోకాని, ఎక్కువసార్లు చాలామంది సేవపేరుతో వృధాప్రయాసపడుతున్నారు. అట్టివారికి వాక్యాన్ని దైవికంగా సిద్ధపడే సమయం లేదు, ధ్యానించడానికి అవకాశం లేదు, శరీరానికి విశ్రాంతి లేదు. అలాంటప్పుడు ప్రజలకు వెళ్ళవలసిన దైవ సందేశము సరిగా వెళ్ళదు. ప్రతి కార్యక్రమానికి, అనగా స్వకార్యం, పరకార్యానికి వెళ్ళడం రెండువైపులా కొవ్వొత్తిని కాల్చి త్వరగా కరిగించినట్లౌతుంది. ఈ నేపథ్యంలో సేవకులు కొన్ని కార్యక్రమాలకు హాజరు కాకపోవటం ఉభయులకు క్షేమాన్ని కలిగిస్తుంది. అనగా దైవాత్మ నడిపింపుతో సేవచేయాలి గాని, వారు నన్ను కోరుకుంటున్నారు అని ప్రతి విభాగములోనూ, ప్రతి సందర్భములోనూ ప్రవేశించి ఒత్తిడిని పెంచుకొని ఇబ్బందులు పడనక్కర్లేదు. ఉదాహరణకు : యేసుప్రభువు ప్రజలు చెప్పినట్లుగా అన్నిసార్లు సేవచేయలేదు. అలాగని ప్రజల అభ్యర్థనలు అన్నిసార్లు తిరస్కరించలేదు. అయితే దైవచిత్తమును గుర్తించి దైవాత్మ నడిపింపులో సేవచేసాడు గాని కేవలం ప్రజల అవసరాల వెలుగు లోనే దైవసేవ చెయ్యలేదు. మార్కు 1:35-38 – యేసును ప్రజలు వెదకుతున్నారని సీమోను పేతురు యితర శిష్యులు అరణ్య ప్రదేశములో యేసుని కలుసుకొని చెప్పగా.. ఇతర సమీప గ్రామములకు వెళ్ళి సువార్తను ప్రకటింప వెళ్ళుదము రండని వారిని ప్రోత్స హించాడు అంటే తనను వెదికే ప్రజలను యేసు విసర్జించాడా? కాదు. వారు దేవుని చిత్తమును తెలుసుకోవాలనే ఆశకంటే భౌతిక అవసరతలు ఉచితంగా ప్రభువునడిగి పొందాలనుకున్నారు. కనుక ఆ సమయంలో వారి మనవి నంగీకరించక దైవాత్మ నడిపింపులో ముందుకు సాగాడు. యేసు వారిని విసర్జించలేదు గాని దైవచిత్తాన్ని వారికి ఆ పద్ధతిలో నేర్పించే ప్రయత్నం చేశాడనటం సముచితం.

కనుక దైవసేవలో ఉన్న సేవకులు, వారికి సహకరించే సహకారులు వారి మనోభావాలను దైవచిత్తానికి అనుగుణంగా మార్చుకొని దేవునికిష్టమైన సేవచేయాలి. తద్వారా ప్రజలు ఆధ్యాత్మిక చైతన్యపరులై ప్రజలను జీవితాలను మెరుగుపర్చగలరు. కేవలం యేసును శారీరక అవసరతలు తీర్చే దేవుడుగా బోధలద్వారా చూపించటం అక్రమమం, వాటితోపాటు హృదయ చైతన్యమొసగి పాపబంధాలను త్రెంచి విమోచన అనుగ్రహించు దేవునిగా కూడా ప్రజలకు ప్రభుని చూపించాలి. ఇది సమపాళ్ళతో కూడిన బైబిలు బోధ. అందరూ తగురీతిలో ఆలోచించి, ఆత్మవిమర్శ చేసుకొని అర్థవంతమైన ఆధ్యాత్మిక సేవలందించటం అభినందనీయం.

క్రీస్తు ప్రభుని సిలువ బలియాగాన్ని, అందున్న అసమాన త్యాగాన్ని సర్వలోకానికి చాటిచెప్పాలి. మృత్యుంజయుడై, మహామహిమావతారుడై, సర్వశక్తి సంపన్నుడై, పరలోకానికి ఆరోహణుడైన యేసుక్రీస్తు ప్రభుని ప్రభావాన్ని, తన ప్రజలను కొనిపోవటానికి మరలా రానున్న ఆ యేసు దేవుని పునరాగమన ప్రాశస్త్యాన్ని ప్రచురం చెయ్యాలి. తద్వారా క్రీస్తునాథుడు ఆశించిన సేవ సఫలీకృతమౌతుంది. అట్లు దేవుడు అందరికీ సహాయం చేయుగాక. ఆమేన్!
– మరనాత.

● యేసు అంటే ఖాళీ సిలువేనా? (అది చెక్కో లేక ఇనుపముక్కో స్తోమతుంటే వెండి బంగారాలో అవచ్చుగాక!

● పరిశుద్ధాత్మ అంటే పావురం (పక్షి) అని చూపుతూ చెప్పే దౌర్భాగ్యపు బోధలు ఇంకెంతకాలం? బోధకులారా మీరు మారరా? విశ్వాసుల్ని మారనివ్వరా? – బ్రదర్ వైకెయార్, హోలీ బైబ్లిసిస్ట్.

**యేసుక్రీస్తుని కలిగున్నవారిని ఎవరూ మోసగించలేరు! వారు ఎవర్నీ మోసం చేయరు!! ..అవునా? కాదా? ఆలోచించాలి!**




# స్వార్థము

**మ**న హృదయములో దాగియుండే మరియొక పాపము స్వార్థము. స్వార్థముతో నిండిన లోకమిది. ఈ రోజుల్లో స్వార్థప్రియులు ఎక్కువైపోతున్నారు; ప్రతి మనిషిలో స్వార్థమనే దుర్గుణము ఉంటుంది. స్వార్థమును దేవుడు ఇష్టపడడు. ఎందుకంటే దేవుడు స్వార్థపరుడు కాడు. దేవుడు లోకమును ఎంతో ప్రేమించి తన అద్వితీయ కుమారుడైన యేసుక్రీస్తును ఈ లోకమునకు పంపాడు. యేసుక్రీస్తు ప్రభువు మన కొరకు పిలువలో తన ప్రాణమునే బలియాగముగా అర్పించాడు. ప్రేమలో ఇవ్వడమనేదే ఉంటుంది. ప్రేమలో స్వార్థముండదు. స్వార్థప్రియులు ఇతరులను ప్రేమించలేరు. వారే ధనవంతులు కావాలి; వారి పిల్లలే పైకిరావాలి, వారే ఇల్లు మీద ఇల్లు కట్టాలనే స్వార్థముతో నిండియుంటారు. అందుకే లోకములో గొప్పవారు నానాటికి ఇంకా గొప్పవారైపోతున్నారు. పేదవారు ఇంకా దీనస్థితిలోకి దిగజారుతున్నారు. ప్రపంచములో పేదరికము పెరిగిపోతుంది. ఎక్కడ చూసినా అక్రమము విస్తరించిపోతుంది. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వారే అభివృద్ధి పొందాలనే స్వార్థము తప్ప ఇతరులను గూర్చిన ధ్యాస లేకుండా పోతుంది. స్వార్థము సాతాను లక్షణము. ధనము కొరకు, అధికారము కొరకు, పదవులు స్థానమానముల కొరకున్న వ్యామోహము పెరిగిపోతుంది. నీలో ఇలాంటి స్వార్థపూరితమైన స్వభావము ఉంటే తొలగించుకోవాలి.



డా.జాయ్ చెరియన్
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైద్రాబాద్)


దేవుడే నిన్ను ఆశీర్వదించి దీవించేవాడు; హెచ్చించేవాడు ఆయనే. దేవుడు మనలను ఆశీర్వదించడానికి కారణం మన ద్వారా ఇతరులు ఆశీర్వదించబడాలని, నీ ద్వారా ఇతరులకు దేవుని దీవెనలు ప్రవహించాలి. దావీదు భక్తుడు నా గిన్నె నిండి పొర్లుచున్నదంటాడు. దేవుడు అబ్రాహాముతో నిన్ను ఆశీర్వదించి గొప్ప చేసెదను, నీ నామమును గొప్పచేసి నిన్ను అనేక జనములకు తండ్రిగా చేస్తాను. భూమియొక్క సమస్త వంశములు నీయందు ఆశీర్వదింపబడునని వాగ్దానము చేసాడు. ఆలాగుననే అబ్రాహాముకు చేసిన వాగ్దానములకు అన్యజనులమైన మనము యేసుక్రీస్తుద్వారా వారసులమయ్యాము. భూమియొక్క సమస్త వంశములు అబ్రాహాముద్వారా ఆశీర్వదింపబడ్డాయి.

దేవుడు నిన్ను దీవించినప్పుడు నీవు ఇతరులకు దీవెనకరముగా మారిపోవాలి. స్వార్థముగా ఉండకూడదు. దేవుడు సృష్టించిన ప్రకృతిని గమనిస్తే అన్నీ యిచ్చేవిగానే ఉన్నాయి. కేవలము మానవుడే స్వార్థముతో నిండియున్నాడు. అన్నీ తానే అనుభవించాలనే తపన తప్ప ఇతరులను గూర్చి ఆలోచించలేకపోతున్నాడు. సూర్యచంద్రులు వెలుగును ఇస్తున్నాయి. ఆకాశము వర్షము, భూమి పంటనిస్తుంది. చెట్లు ఫలములిస్తున్నాయి. దేవుడిచ్చే ఆశీర్వాదములను అనుభవిస్తూ మనిషి స్వార్థపరుడయ్యాడు. తనకున్న వాటిని పేదలతో, బీదలతో పంచుకోవాలనే తలంపు లేకుండా పోయింది. అట్టివారు దేవుని దీవెనలు పొందలేరు. నీతిమంతులు తనకు కలిగిన దాంట్లో పేదవారికిచ్చి దేవుని దీవెనలు పొందుతారు. విశ్వాసులైనవారు స్వార్థము తొలగించుకొని ఇతరుల గూర్చి శ్రద్ధగలిగి తమకు కలిగినదాంట్లో ఇతరులకు సహాయపడటము నేర్చుకోవాలి.

**'కక్షచేతనైనను వృథాతిశయముచేతనైనను ఏమియు చేయక, వినయమైన మనస్సుగలవారై యొకనినొకడు తనకంటె యోగ్యుడని యెంచుచు మీలో ప్రతివాడును తన సొంతకార్యములను మాత్రమేగాక యితరుల కార్యములను కూడ చూడవలెను. అందరును తమ సొంత కార్యములనే చూచుకొనుచున్నారు గాని, యేసుక్రీస్తు కార్యములను చూడరు.'** – ఫిలిప్పీ 2:3,4,21

స్వార్థపరుడు అందరికంటే తానే గొప్పవాడినని అతిశయిస్తాడు. స్వార్థములేని వారే ఇతరులు తమ కంటే యోగ్యులని ఎంచి వారిని గౌరవిస్తారు. యేసుప్రభువు తన్ను తాను తగ్గించుకొని శిష్యుల పాదములు కడిగాడు. నీ మనస్సు ఆలాగుండాలి. ప్రతివాడు తన సొంత కార్యములనే చూచుకుంటున్నాడు ఎప్పుడూ నీ ఇల్లు, నీ పిల్లలు అంటూ చింతిస్తే దేవుని రాజ్యము ఎలా కట్టబడుతుంది. యేసుక్రీస్తు అప్పగించిన బాధ్యతలు, ఆయన కార్యములు ఎవరు నెరవేరుస్తారు? ఆయన మనల్ని ఎంతగా ప్రేమించాడంటే సిలువలో తన ప్రాణమును అర్పించాడు. శరీరములోని చివరి రక్తపు బొట్టు వరకు మన కొరకు చిందించాడు. స్వార్థరహితుడైన ప్రభువు మనకు మాదిరిగా ఉన్నాడు గనుక ఆయనను అనుసరించాలి. నశించిపోతున్న ఆత్మల పట్ల భారము కలిగియుండాలి. దైవకార్యములను గూర్చిన ఆసక్తి నీలో మండుచుండాలి. ఇతరులు నీకంటే యోగ్యులని నీతోటి వారిని ప్రేమించాలి. నేనే అందరికంటే గొప్పవాడినని అతిశయిస్తే పడిపోతావు జాగ్రత్త! సాతానుడు ఇలాగే అతిశయించి దేవునితో సమానుడిగా ఎంచుకొని పాతాళములోకి నెట్టివేయబడ్డాడు. నీలో స్వార్థముంటే తొలగించుకోవాలి.

దేవుని ప్రధానమైన ఆజ్ఞలలో ఒకటి నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమించాలి. రెండవది నీ పొరుగువానిది ఏదైనా నీవు ఆశింపకూడదు.

**'నీ పొరుగువాని యిల్లు ఆశింపకూడదు. నీ పొరుగువాని భార్యనైనను అతని దాసునైనను అతని దాసినైనను అతని యెద్దునైనను అతని గాడిదనైనను నీ పొరుగువానిదగు దేనినైనను ఆశింపకూడదు.'**

– నిర్గమకాం. 20:17

స్వార్థపరులే పరుల సొమ్మును ఆశిస్తారు. వారికి తమకు కలిగినదానితో తృప్తి ఉండదు. స్వార్థముతో దురాశపరులై ఇతరుల సొమ్ము ఆశిస్తారు. దేవుడు ఇశ్రాయేలు ప్రజల కొరకు మన్నాను కురిపించినప్పుడు ఏ దినమునకు సరిపోయే ఆహారము ఆ దినమునకే కూర్చుకోవాలని చెప్పాడు.

**'వారు ఓమెరుతో కొలిచినప్పుడు హెచ్చుగా కూర్చుకొనినవానికి ఎక్కువగా మిగులలేదు తక్కువగా కూర్చుకొనినవానికి తక్కువకాలేదు.'**

**– నిర్గమకాం.** 16:18

ఎవరికి ఎంత ఆహారము కావాలో అంతే తీసుకోమని దేవుడు చెప్పినా కొందరు మరుసటి దినము కొరకని అధికముగా కూర్చుకుంటే అది పురుగు పట్టిందట. కావున విశ్వాసులు రేపటిని గూర్చి చింతింపవద్దు. ఏనాటి కీడు ఆనాటికి చాలును. నీవు నీకు కలిగిన వాటితో తృప్తిగా జీవించాలన్నదే దేవుని చిత్తము. సంతుష్టి సహితమైన దైవభక్తి గొప్ప లాభసాధనమై యున్నది. మనము ఈ లోకములో రిక్తస్తములతో వచ్చాము. తిరిగి రిక్తహస్తాలతో వెళ్లిపోతాము. కావున స్వార్థముగా ఉండకూడదు. మనము వార్తాపత్రికలలో చూస్తుంటాము.. స్వార్థముతో, అక్రమముతో ధనము కూర్చుకొని వారి ఇండ్లు, కూర్చునే కుర్చీలు బంగారముతో పొదుగుకొన్నవారు పట్టుబడినప్పుడు జైలు జీవితము, పప్పన్నమే వారికి గతి. ఎంత విలాసమంతముగా గడిపినవారికైనా జైలు జీవితము తప్పదు. దేవుని కన్నులు న్యాయమైనవి; ఎవరూ వాటిని కప్పలేరు. ఒక స్త్రీ చనిపోయినప్పుడు ఆమెకు బంగారమంటే చాలా యిష్టమని కమ్మలు, గొలుసు, మంగళ సూత్రం అలాగే ఉంచి సమాధి చేశారట. అది గమనించిన దుండగులు సమాధిని త్రవ్వి ఆమె ఒంటిమీదున్న నగలను ఒలుచుకొని శవమును ఎక్కడో పడవేసి వెళ్లిపోయారట చూడండి. శవమును కూడ దోచుకొనే దుస్థితికి దిగజారారు. స్వార్థముతో నిండిన భయంకరమైన లోకములో మనుష్యుల అక్రమము ఇలా పెరిగిపోతుంది. నీవు ఈ లోకములోకి ఏమీ తీసుకొని రాలేదు. ఏమీ తీసుకొని పోలేవని గ్రహించి దేవుడు నీకనుగ్రహించిన వాటితో తృప్తి కలిగి నిస్వార్థముగా జీవించాలి.

**'జలగకు ఇమ్ము ఇమ్ము అను కూతురులిద్దరు కలరు తృప్తిపడనివి మూడు కలవు – చాలును అని పలకనివి నాలుగు కలవు. అవేవనగా పాతాళము, కనని గర్భము, నీరు చాలును అనని భూమి, చాలును అనని అగ్ని.'** –సామెతలు 30:15,16

జలగ మనిషిని పట్టుకొంటే ఆ శరీరములో ఉన్న రక్తమంతా పీల్చివేస్తుంది. అలాగే కొందరి చేతులు చాపబడే ఉంటాయి. ఇవ్వండి అంటారు. తీసికోవడమే వారికి తెలుసుగాని ఏనాడు వారి గుప్పిలి విప్పి ఇతరులకు సహాయపడరు. అట్టివారిని జలగతో పోలుస్తున్నాడు. పాతాళము, కనని గర్భము, నీరు చాలును అనని భూమి, చాలు అనని అగ్ని, ఇవి నాలుగు ఎప్పుడూ చాలు అని అనవు. కాని కావాలి అంటాయి. దేవుని బిడ్డలమైన మనము ఇలాగుండకూడదు. దేవుడు తన గుప్పిలివిప్పి ప్రతి జీవి కోరిక తీరుస్తున్నాడు. అలాగే నీవు నీ గుప్పిలి విప్పి ఇతరులకు సహాయపడాలి. నీలోనున్న స్వార్థము తొలగించుకోవాలి. నీ ప్రతి స్థితికి ఆయన సరిపోయినవాడు. ఆయన నీకుంటే నీకేమీ కొదువగా ఉండదు.

కొందరు సుఖభోగములయందు ఆసక్తి కలిగియుంటారు. అట్టివారు చచ్చిన వారితో సమానమని పౌలుభక్తుడు హెచ్చరిస్తున్నాడు.

**'సుఖభోగములయందు ప్రవర్తించునది బ్రదుకుచుండియు చచ్చినదైయుండును. ఎవడైనను స్వకీయులను, విశేషముగా తన యింటివారిని, సంరక్షింపకపోయిన యెడల వాడు విశ్వాసత్యాగము చేసినవాడై అవిశ్వాసికన్న చెడ్డవాడై యుండును.'**

– 1 తిమోతి 5:6,8

స్వార్థపరులకు ఇది మంచి హెచ్చరికతో కూడిన ఉపదేశము. కొన్ని కుటుంబములలో పురుషులు స్వార్థపరులుగా ఉంటారు. వారు వారి కార్యములను మాత్రమే చూచుకుంటారు. భార్యా పిల్లలను పట్టించుకోరు. వారి అవసరతలు తీర్చరు. పిల్లల స్కూలు ఫీజు కట్టరు. కొన్ని గృహములలో స్త్రీలు స్వార్థపరులుగా ఉంటారు. వారు పట్టు చీరలు కట్టుకొని ఇంటింటికి తిరుగుతుంటారు గాని భర్తకు పిల్లలకు ఏమి కావాలో పట్టించుకోరు. వారిని గూర్చి శ్రద్ధ ఉండదు. ఎప్పుడూ వారి గురించే ఆలోచించుకుంటారు. సుఖభోగముల యందు ఆసక్తికలిగి యింటి వారిని నిర్లక్ష్యం చేసే స్త్రీలు బ్రతుకుతున్నా చచ్చినవారితో సమానమని పౌలు భక్తుడంటున్నాడు. ఎవరికి వారు స్వార్థముతో నిండియుంటే అట్టి కుటుంబములు ఏ విధముగా పైకి వస్తాయి? వారిలో ప్రభువు ప్రేమ ఉండదు. ఊరంతా ఉద్ధరిస్తారు గాని కుటుంబమును పట్టించుకోరు. అట్టివారు అవిశ్వాసికన్నా చెడ్డవాడైయుంటాడు. అందుకే మనము స్వార్థపరులుగా ఉండకూడదు. దేవుడు నీకనుగ్రహించిన బాధ్యతలన్నిటిని సక్రమముగా నిర్వహించాలంటే నీ హృదయం ప్రేమతో నింపుకొని, స్వార్థము తొలగించుకున్నప్పుడే సాధ్యమవుతుంది. ఎప్పుడూ స్వార్థముగా ఉండి కీడు కొనితెచ్చుకోకుండా ఇతరులకు సహాయపడేవారుగా ఉండాలి. అట్టివారికి దేవుడు తప్పక సహాయము చేస్తాడు.

కొద్దిగా విత్తువాడు కొద్ది పంటనే కోస్తాడు; సమృద్ధిగా విత్తువాడు సమృద్ధియైన పంట కోస్తాడు. నీకు కలిగిన దానిని ఇతరులతో పంచుకొన్నప్పుడు దేవుడు నిన్నింకా అధికముగా ఆశీర్వదిస్తాడు. ఉత్సాహముగా ఇచ్చే వారిని దేవుడు దీవిస్తాడు. సమృద్ధిగా విత్తితే సమృద్ధియైన పంటను కోస్తావు. దేవుడు నీకిచ్చిన ధనమైనా, సమయమైనా, ఆరోగ్యమైనా, తలాంతులైనా దేవుని కొరకు ఇచ్చే దేవుడు నిన్ను అనేకరెట్లు ఆశీర్వదిస్తాడు. స్వార్థము ఉంటే కలిగియున్నది కూడా కోల్పోతావేమో జాగ్రత్త!


**(మిగతా ఫిబ్రవరి 16-28 'క్రైస్తవనాడు'లో)**

విశాఖపట్నం జిల్లా యలమంచిలి బాప్టిస్ట్ చర్చ్‌లో జరిగిన
ఉత్తర సర్కారుల బాప్టిస్ట్ సంఘముల
సాంవత్సరిక 63వ, మహాసభలో ఎన్నికైన వీరికి
**మా హృదయపూర్వక అభినందనలు**
- బాప్టిస్ట్ సంఘాల పెద్దలు & విశ్వాసులు


ప్రెసిడెంట్
రెవ.వి.విజయకుమార్
బొబ్బిలి


చైర్మన్, ట్రస్ట్ అసోసియేషన్
టి.డి.ఎస్. కుమార్
యలమంచిలి


సెక్రటరీ
ఎ.డి.కె.జాన్
తుని




పరిశుద్ధ గ్రంథంలోగల మర్మగర్భ విషయాలను వివరిస్తూ పన్నెండోయేట దిగ్విజయంగా నడుస్తూ త్వరలో 13వ, ఏట ప్రవేశించబోతున్న 'క్రైస్తవనాడు' పేపరు గురించి మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోమనవి - ఎడిటర్.




రండి! పాల్గొనండి!! దేవుని దీవెనలు పొందండి!!


# పెంతెకోస్తు ఉజ్జీవ సభలు

## మలకపల్లి

2018 మార్చి **8,9,10,11** రాత్రి వరకు
పరిశుద్ధాత్మపూర్ణులు ప్రసంగించెదరు
ప్రతిరోజు ఉ॥ 4.30 ని॥లకు, ఉ॥ 9 గం॥లకు, మ॥ 1 గం॥, సా॥ 6 గం॥లకు
**ఎల్లరకు సుస్వాగతం**

## 'కంఫర్ట్ ఇన్ క్రైస్ట్ మినిస్ట్రీస్' ఆధ్వర్యంలో 3 రోజుల సభలు!


సభలో హిందీలో చేసిన ప్రసంగానికి తెలుగులో తర్జుమా చేస్తున్న పాస్టర్ శ్రీమతి రేచల్ అలీస్ ఫిల్‌బర్ట్. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎస్‌సి సెల్ టౌన్ ప్రెసిడెంట్ ఎస్.ప్రవీణ్ కుమార్ మరియు తళారి ప్రశాంత్ కుమార్ మరియు స్థానిక సేవకులు, సంఘస్తులు పాల్గొన్నారు.





అనీల్ కుమార్ ప్రేమలత దంపతుల పెండ్లిరోజునాడు కేక్ కట్ చేయించి వాక్యంతో బలపరిచి ప్రార్థిస్తున్న పాస్టర్ ఎ.ఎం.అబ్రహాము మరియు శ్రీమతి రేచల్ అలీస్ ఫిల్‌బర్ట్ మరియు పిల్లలు సెలీనా ఏంజిల్, ఆదాము, జాయ్





Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.